www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 154  శనివారం, ఫిబ్రవరి 28, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

- నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి



2లో

## నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్




**హైదారాబాద్,ఫిబ్రవరి 27:** రాష్ట్రంలో సర్వైకల్(గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ నివారణ లక్ష్యంగా నేటి నుంచి హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించను న్నారు. కింగ్ కోఠి జిల్లా దవాఖానలో నేడు (శనివారం) ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి

మిగతా2లో...

## తమిళనాడు ఒకే విడతలో ఎన్నికలు

- పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం ఛైర్మన్




2లో

### దోమల నివారణ, శానిటేషన్‌పై
# ప్రత్యేక దృష్టి




- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు.

మిగతా2లో...

### ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప
# ఆధారాలేవీ..

- కేసును కొట్టివేస్తు సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజీవ్రాల్, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత
- ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27 :** ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు

మిగతా2లో...

### జీఐ ఆన్ వీల్స్..
# టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం




**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు. సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం

మిగతా2లో...



## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా...
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను.

మిగతా2లో...

### రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..
# నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే...

- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం - రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన కెటిఆర్




**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు.

మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

- ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు
- పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,27 :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవి స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రా రంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

మిగతా2లో...

## లొంగిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరగా అందచేస్తాం
- లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ



**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా

మిగతా2లో...

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

(మొదటి పేజీ తరువాయి)

జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయ స్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫల మయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. వారు బెయిల్‌పై విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజీవ్రాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమెంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు. తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే...

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

(మొదటి పేజీ తరువాయి)

ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజీవ్రాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్‌ని టార్గెట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.


# మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

**● ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 27 :** మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్.హెచ్ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్వింద్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు. నిందితుల నుంచి నకీలీ అలాట్‌మెంట్ లెటర్స్, ఐడీలు, నకీలీ ఒప్పందపత్రాలు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**● మృతికి పలువురు ప్రముఖులు సంతాపం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 27 :** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహిం చారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించు కునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

# ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**అమరావతి,ఫిబ్రవరి 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# తమిళనాడు ఒకే విడతలో ఎన్నికలు

**చెన్నై,ఫిబ్రవరి 27:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ ప్రక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెష నలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తా మని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# లొంగిన మావోయిస్టులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

(మొదటి పేజీ తరువాయి)

సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్ , ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎలాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లై ఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు.

# నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

(మొదటి పేజీ తరువాయి)

దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

# రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు

**హైదరాబాద్,ఫిబ్రవరి 27 :** సర్వైకల్ కేన్సర్ నివారణెలి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

# అనాధ ఆడబిడ్డలకు నిరుపేద ఆడబిడ్డలకు శుభవార్త

**పెళ్లి చేసే స్తోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డలకు జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహాలు చేయబడును**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్)** నిరుపేద తల్లితండ్రుల ఆడబిడ్డలకు కుల మతాలకు అతీతంగా వారి యొక్క సంప్రదాయం బద్దంగా వారికీ (18)సంవత్సరాలు నిండి ఉండి వధూవర్ల ఇష్టపూర్వకంగా వారి పెద్దల సమక్షంలో నిర్ణయించబడిన వివాహాలు మాత్రమే జరిపించబడును. ఈ వివాహంలో వారికీ పుస్తె మట్టలు, బొల్లు, బీరువా,కూలర్, డ్రెస్సింగ్ టేబుల్, డబల్ కాట్ రెడీమేడ్ మంచం, తదితర సామాను పెట్టబడును, అలాగే ఎవరు లేని అనాధ ఆడబిడ్డలకు కూడా వారి సొంత తల్లిదండ్రులు ఉంటే వారి వివాహం ఎలా జరిపించబడునో అలాగే అన్ని తామే అయ్యి సొంత అన్న లాగా వారి వివాహం అంతా వైభోగంగా జరిపిస్తామని ఈ నూతన వాధువరులకు వచ్చే ఎప్రిల్ నెలలో కాలేశ్వరంలో ఈ వివాహం జరిపిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలియజేసారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8185036527

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం





**రేగొండ ప్రతినిధి ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్)**శుక్రవారం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న గండ్ర సత్యనారాయణ రావు దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. కళ్యాణానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు..


# సంజీవ్ ఫిర్యాదుతో మళ్లీ చర్చల్లోకి సీఐ వ్యవహారం..

**సీఐ వ్యవహారంపై బీసీ కమిషన్ సీరియస్ ,, 7 రోజుల్లో సమాధానం తప్పనిసరి..**

**వరుస వివాదాలు... అధికారిపై పెరుగుతున్న ఒత్తిడి**



**గోదావరిఖని, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):**పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహారం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. ఇప్పటికే న్యాయవాదులతో ఏర్పడిన వివాదం నేపథ్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఐజీ, డీజీపీ, హైకోర్టుకు ఫిర్యాదు చేయడంతో పాటు, చర్యలు తీసుకునే వరకు విధులు బహిష్కరించాలనే నిర్ణయంతో న్యాయసేవలకు బంద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఉద్యమం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇంతలోనే సీఐపై మరో ఫిర్యాదు అధికార వర్గాల్లో కలకలం రేపుతోంది. బీజేపీ నేత సంజీవ్ ఫిర్యాదు బీసీ కమిషన్ స్పందన స్థానిక బీజేపీ నాయకుడు కొండపర్తి సంజీవ్, తనను అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపిస్తూ సీఐ ఇంద్రసేనారెడ్డిపై (నేషనల్ బీసీ కమిషన్)కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి 7 రోజుల్లోగా పూర్తి నివేదిక సమర్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. సీపీ అంబర్ కిషోర్ ఝాకు కేంద్ర ఆదేశాలు,కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సుజీత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేస్తూ, రామగుండం సీపీ అంబర్ కిషోర్ కు నిర్ణీత గడువులో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. గడువులోగా నివేదిక అందించకపోతే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 బి ప్రకారం బీసీ కమిషన్‌కు ఉన్న సివిల్ కోర్టు అధికారాలను వినియోగించాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసు విభాగంలో ఉద్రిక్తత -- తదుపరి చర్యలపై ఉత్కంఠ ఇప్పటికే న్యాయవాదుల బంద్, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వంటి పరిణామాలు చోటుచేసుకున్న వేళ, బీసీ కమిషన్ జోక్యం కేసును మరింత సీరియస్ దిశగా తీసుకెళ్లింది. సీఐపై వస్తున్న వరుస ఆరోపణలు పోలీస్ విభాగంలో చర్చనీయాంశంగా మారాయి. నిర్ణీత గడువులో సీపీ కార్యాలయం నుంచి వచ్చే నివేదికపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది.



F. No. NCBC-CO0110/4/2026-(103894)

राष्ट्रीय पिछड़ा वर्ग आयोग

NATIONAL COMMISSION FOR BACKWARD CLASSES

(338खकेअन्तर्गतसिविलन्यायालयकीशक्तियोंकाप्रयोगकरनेवालाएकसंवैधानिकनिकाय)

(A Constitutional Body set up under Article 338B of the Constitution of India)

त्रिकूट-१ , भीकाजी कामा प्लेस/Trikoot-1, Bhikaji Cama Place,
नई दिल्ली / New Delhi – 110066
Dated: 23 .02.2026

To,

The Commissioner of Police,
Ramagundam Police Commissionerate,
Police Head Quarters, Opp: PTS 2nd Gate,
NTPC, Godavarikhani, Pin : 505215

**Subject: Complaint regarding targeted discriminatory abuse, humiliation and misconduct by a police officer against a Backward Class citizen.**

Sir,

Whereas a Petition /complaint has been received by the National Commission for Backward Classes from Mr. Kondaparthi Sanjeev Kumar, H.No. 15-3-56, LB Nagar, Godavarikhani, Peddapalli District, Telangana – 505209. via letter dated Nil (copy enclosed) and the Commission has decided to investigate / inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338B of the Constitution of India. The undersigned is directed to request that the matter be examined and submit the facts and information pertaining to the said allegations / matters to the Commission within 07 days of receipt of this notice either by post or in person or by any other means of communication .

2. Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred upon it under the Article 338B of the Constitution of India.

3. This issues with the approval of the Competent Authority.

Yours sincerely,
Sujeet Kumar 23/2/26
(Sujeet Kumar)
Deputy secretary to the Govt. of India

Encl: as above
Copy for information to: -Mr. Kondaparthi Sanjeev Kumar, H.No. 15-3-56, LB Nagar, Godavarikhani, Peddapalli District, Telangana – 505209.

# ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి..... పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి




**ఖమ్మం/ఫిబ్రవరి27/(పీపుల్స్ న్యూస్ ):**ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పీ.డీ జాతీయ రహదారులు, పి.డి. హౌసింగ్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు నివేదికలు వివరించారు. పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌళిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రిలో అధికంగా సి సెక్షన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని, దీని పై కలెక్టర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రిపోర్ట్ అందించాలని, సంబంధిత మంత్రితో సమావేశమయి నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ త్వరగా ఓపెన్ అయ్యేలా చూస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్నం భోజన నాణ్యతను జిల్లా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని, 45 లక్షల రూపాయలతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో 3 వారాల వ్యవధిలో చెరువు పక్కన వేస్తున్న డంప్ తొలగించాలని, రోడ్డు పక్కన చెత్త డంప్ చేయరాదని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలలో బోర్లు వేసుకునేందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వసతుల అంశాలకు సంబంధించి తయారు చేసిన సంక్షిప్త నివేదిక ప్రజాప్రతినిధులకు అందించాలని, వీటిని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు తమ వంతు ప్రయత్నం చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ చివరి దశకు చేరుకుందని, భూ సేకరణ అంశం కోర్టులో పెండింగ్ ఉన్న వాటిపై రైతులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, వీటిని 2 నెలల్లో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేలా పనిచేస్తున్నామని అన్నారు. ధంసలాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములపై ఆక్రమణ ఆరోపణలు







**అక్రమార్కులతో అధికారుల కుమ్మక్కు? 2.19 గుంటల వక్ఫ్ స్థలం ప్రైవేట్ భూమిగా మారిందా?**




**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):**బౌరంపేట పరిధిలోని విలువైన వక్ఫ్ భూములు ఆక్రమణకు గురైన వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది. బౌరంపేట లోని గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా సర్వేనెంబర్ 663, 664, 665, 716 లలో ఉన్న సుమారు 2.19 గుంటల వక్ఫ్ స్థలం అక్రమంగా ప్రైవేట్ భూమిగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో కొందరు అధికారుల నిర్లక్ష్యం, మరికొందరు అక్రమార్కులతో కుమ్మక్కు ఉన్నట్టు తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, ఈ భూమి వక్ఫ్ బోర్డు పరిధిలో నమోదై ఉండగా, ఇటీవల అది రికార్డుల్లో ప్రైవేట్ వ్యక్తుల పేర్లకు మారినట్లు సమాచారం. భూ రికార్డుల్లో మార్పులు ఎలా జరిగాయనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని, తప్పుడు ధృవపత్రాలతో వ్యవహారం నడిపించారని ఆరోపణలు ఉన్నాయి. వక్ఫ్ భూములు సామాజిక, ధార్మిక అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా, వాటిని వ్యక్తిగత లాభాల కోసం మళ్లించడం చట్టవిరుద్ధమని న్యాయ నిపుణులు అంటున్నారు. ఈ భూమి ప్రైవేట్ పేర్లకు ఎలా మారిందనే దానిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రికార్డులు, సర్వే జరగాల్సిందే..!

ఇక ఈ అంశంపై స్పందించిన కొంతమంది సామాజిక కార్యకర్తలు, వక్ఫ్ భూముల పరిరక్షణలో సంబంధిత అధికారుల వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. భూమి రికార్డులను సర్వే చేసి, అసలు హక్కుదారుల వివరాలు వెల్లడించాలని, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై వక్ఫ్ బోర్డు మరియు రెవెన్యూ అధికారులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. నిజానిజాలు వెలుగులోకి వస్తేనే వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 1989 వరకు వక్ఫ్ బోర్డు ల్యాండ్ గా ఉన్న ఈ స్థలం అకస్మాత్తుగా ఎలా రిజిస్టర్ అయిందని ప్రజలు నిలదీస్తున్నారు. కొందరు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

వక్ఫ్ బోర్డ్ భూములు పరిరక్షణ కరువు.

రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ముస్లిం సమాజానికి చెందిన మసీదులు, దర్గాలు, ఇమాంబారాలు, ఖబర్ స్థలాలు వంటి ధార్మికసేవా కార్యక్రమాల నిర్వహణ కోసం కేటాయించిన వక్ఫ్ ఆస్తులు అనేక చోట్ల అన్యాక్రాంతం అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వక్ఫ్ భూములను కాపాడాలనే డిమాండ్ బలపడుతోంది. బౌరంపేట ప్రాంతంలో కూడా అచ్చం ఇదేవిధంగా జరుగుతుంది. కొందరు కబ్జా రాయుళ్లు ఒకవైపు రెవెన్యూ అధికారులను, కోర్టులను తప్పుదోవ పట్టించి ఏకంగా రెండు ఎకరాల 19 గుంటలు ప్రైవేట్ ల్యాండ్ గా చిత్రీకరించుకుని కోట్ల విలువ చేస్తే ల్యాండ్ ను కబ్జా చేసి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వక్ఫ్ ఇలాంటి పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రజల కోరుతున్నారు.

# మైనర్ విద్యార్థినిపై మానసిక వేధింపులు...

**వైస్ ప్రిన్సిపల్‌పై తీవ్ర ఆరోపణలు, తక్షణ చర్యల కోసం తల్లిదండ్రుల డిమాండ్**






**గోదావరిఖని ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్)** రావు ఐ శ్రీ అక్షర స్కూల్‌లో వైస్ ప్రిన్సిపల్ ఒక మైనర్ విద్యార్థినిని మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఎంఈఓ, డీఈఓ తదితర సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయబడింది. అయితే "సీబీఎస్ఈ క్యాంపస్‌కు ఇది వర్తించదు" అన్న విధంగా స్పందన రావడంతో, బాధిత కుటుంబ సభ్యులు జిల్లా బాలల సంరక్షణ విభాగానికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారులు స్కూల్‌కు చేరుకుని విద్యార్థులతో ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వైస్ ప్రిన్సిపల్ తమపై మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వెల్లడించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి, చిన్నారులపై జరుగుతున్న ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత వ్యక్తులను వెంటనే స్కూల్ నుండి తొలగించాలని వారు కోరుతున్నారు. పిల్లల భద్రత, గౌరవం మరియు మానసిక ఆరోగ్యం కాపాడటం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఐబొ ఆఫీసర్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు, డీసీపీఓ అలేఖ్య పటేల్, సూపర్వైజర్లు షేరీన్, మమత, కనకరాజు విచారణలో పాల్గొన్నారు.

## 242, 243 సర్వే నెంబర్లలో

# ప్రభుత్వ భూమి కబ్జా?







### అధికారులకు డబ్బులు ఇచ్చినట్లు ఆరోపణలు -- కోట్ల రూపాయల లావాదేవీలు?

**జిన్నారం : ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):**బొల్లారం ఓ ఆర్ ఆర్ కు సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాపై అందరి కన్ను పడింది. స్థానికంగా కలకలం రేపుతున్న ఘటనలో 242, 243 సర్వే నెంబర్లలోని కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిపై కబ్జా జరిగినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి చెందిన ఈ స్థలంపై కొందరు ప్రభావశీలులు కన్నేసి అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, భూమిని రక్షించాల్సిన కొంతమంది అధికారులకు డబ్బులు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు సమాచారం. భూమిని చిన్న చిన్న ముక్కలుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం ఈ స్థలం కోట్ల రూపాయలు ఉంటుందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఆస్తి అయినప్పటికీ రికార్డుల్లో మార్పులు చేసి ప్రైవేట్ వ్యక్తుల పేరిట మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై రెవెన్యూ శాఖ అధికారులు పూర్తి స్థాయి సర్వే నిర్వహించి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు బయటపెడతారా? లేక ఈ వ్యవహారం కూడా ముసుగులోనే ముగుస్తుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

బొల్లారంలో ప్రభుత్వ భూమిపై కబ్జా యత్నం -- క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజల డిమాండ్

ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు కొందరు కబ్జారాయుళ్లు చిటికలో ఆక్రమించి గదులు నిర్మిస్తున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బొల్లారం పరిసర ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి గదుల నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ స్థలం అనే విషయం తెలిసినా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ప్రభుత్వ ల్యాండ్ అంటే ప్రజల సొత్తు. దాన్ని కబ్జా చేయడం అంటే ప్రజల హక్కులను దోచుకోవడమే” అని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం నోటీసులు ఇవ్వడం సరిపోదని, అక్రమంగా ఆక్రమించిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భూమి కబ్జా వెనుక ఎవరెవరు ఉన్నారు? అధికారుల నిర్లక్ష్యమా? లేక రాజకీయ అండదండలతోనే ఈ అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ స్థలాలపై జరుగుతున్న ఇలాంటి ఆక్రమణలకు చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని కబ్జాలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.




## తక్షణ చర్యలే అసలైన సేవ... గౌరెడ్డిపేటకు ఊరట!

**చేతిబోర్లు చక్కదిద్దిన సర్పంచ్... గ్రామస్తుల కష్టాలకు తక్షణ పరిష్కారం!**





**పెద్దపెల్లి ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్): పెద్దపల్లి జిల్లా గౌరెడ్డిపేట:**గ్రామంలో చెడిపోయిన చేతి బోర్ల కారణంగా మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్యకు సత్వర పరిష్కారం లభించింది. ఈ విషయం స్థానిక సర్పంచ్ కొమ్ము సుజాత జీవన్ దృష్టికి చేరగానే, ఆమె వెంటనే స్పందించి మరమ్మత్తుల పనులు చేపట్టించారు.కొన్ని రోజులుగా బోర్లు పనిచేయకపోవడంతో గ్రామస్తులు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని గమనించిన సర్పంచ్ కొమ్ము సుజాత జీవన్, గ్రామంలో అత్యవసరంగా బోర్లను పరిశీలించేందుకు సిబ్బందిని ఆదేశించారు.సమస్య తెలుసుకున్న వెంటనే చర్యలు సాంకేతిక సిబ్బందితో కలిసి బోర్లను తనిఖీ చేయించి, అవసరమైన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయించారు. పనులు పూర్తికావడంతో గ్రామంలో మళ్లీ తాగునీటి సరఫరా సక్రమంగా ప్రారంభమైంది.గ్రామస్తుల ప్రశంసలు సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించినందుకు గ్రామస్తులు సర్పంచ్‌ను అభినందించారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా ముందడుగు“గ్రామ ప్రజల సౌకర్యమే మా ప్రథమ కర్తవ్యం. తాగునీటి వంటి మౌలిక అవసరాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదు,” అని సర్పంచ్ స్పష్టం చేశారు.గౌరెడ్డిపేటలో తాగునీటి సమస్యకు తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా గ్రామ పాలనలో బాధ్యతాయుత నాయకత్వానికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది.

# నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు

### బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్




**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 27(పీపుల్స్ న్యూస్) :** నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, ‘స్టార్ అగ్రో ఇండస్ట్రీస్’ పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం

### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్) :** మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ‘అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2026’ ఫేజ్--2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ బాధ్యతతో ‘డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్’ పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ డీసీపీ-I రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ. వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు.ట్రాఫిక్ డీసీపీ - IIశేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ.. దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ - I రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ - II శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, ఆర్సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు, నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు, గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# జంట హత్య కేసులో నిందితుడికి ‘జీవిత ఖైదు’



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్) :** సుమారు పదేళ్ల క్రితం హుమాయూన్ నగర్ (ప్రస్తుత మెహదీపట్నం) పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర జంట హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధిస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... 2015 జూన్ 4న తెల్లవారుజామున సుమారు 01:30 గంటల సమయంలో, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మల్లేశం మరియు మాధవరావు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మల్లేపల్లి సమీపంలోని ఒక నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు గుర్తించారు. వారు వెంటనే అక్కడికి చేరుకోగా, తీవ్రంగా గాయపడిన సుల్తానా బేగం అనే మహిళ కనిపించింది. నిందితుడు హుస్సేన్ తనను వేధించేవాడని, ఆ రోజే తనను మద్యం సేవించమని కోరగా నిరాకరించానని, ఈ ప్రమాదం వెనుక అతనిపై అనుమానం ఉందని ఆమె మరణవాంగ్మూలం ఇచ్చింది. ఈ ఘటనలో ఆమె భర్త కుర్మయ్య తీవ్ర గాయాలతో మరణించారు.ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన నాంపల్లిలోని గౌరవనీయ ఏడవ అదనపు సెషన్స్ జడ్జి బి. సుజయ్ శుక్రవారం తీర్పును వెలువరించారు. నిందితుడు షేక్ హుస్సేన్ (56) ను దోషిగా నిర్ధారిస్తూ, అతనికి జీవిత కాల కఠిన కారాగార శిక్ష , రూ. 1,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. కేసులో అప్పటి ఇన్‌స్పెక్టర్ , ప్రస్తుత ఏసీపీ ఎస్. రవీందర్ శాస్త్రీయంగా దర్యాప్తు నిర్వహించారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. ఫణి కుమార్ ప్రాసిక్యూషన్‌ను సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన అధికారులను సిబ్బందిని (సిడిఓలు- పి.సి. మల్లేష్ నాయక్, పి.సి. రాజు) డిసిపి సౌత్ వెస్ట్ జోన్ జి. చంద్ర మోహన్ , ఇతర ఉన్నతాధికారులు అభినందించి, వారికి రివార్డులను ప్రకటించారు.

శనివారం,
ఫిబ్రవరి 28, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష తో పాటు జరిమానా.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 27( పీపుల్స్ న్యూస్) :** దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష తో పాటు జరిమానా నాంపల్లి ఎనిమిదవ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు మంగళవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో 2025 జూలై 6న పాత మలక్‌పేట ప్రాంతంలోని ఓ ఇంట్లో తెల్లవారుజామున దొంగతనం జరిగింది. నిందితుడు ఇంట్లోకి ప్రవేశించి రెండు మొబైల్ ఫోన్లను అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడు జాకీర్ మహమ్మద్ అలియాస్ ఫాంటా ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడు దోషిగా తేలడంతో, న్యాయస్థానం అతనికి 8 నెలల సాధారణ జైలు శిక్ష , రూ. 2,000 ల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ దర్యాప్తు న్యాయ ప్రక్రియ చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ కె. బ్రహ్మ మురారి, డి.ఐ. బి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది. ప్రజల భద్రత న్యాయం అందించడంలో హైదరాబాద్ సిటీ పోలీస్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా అధికారులు పునరుద్ఘాటించారు.

# నల్ల నువ్వులను ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

నువ్వులను ఎంతో కాలంగా ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే నువ్వుల్లో తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు అని రెండు రకాలు ఉంటాయి. చాలా మంది తెల్ల నువ్వులను ఎక్కువగా ఉపయోగిస్తారు.నువ్వులను ఎంతో కాలంగా ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే నువ్వుల్లో తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు అని రెండు రకాలు ఉంటాయి. చాలా మంది తెల్ల నువ్వులను ఎక్కువగా ఉపయోగిస్తారు. తెల్ల నువ్వులు మాత్రమే ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. కానీ తెల్ల నువ్వుల లాగా నల్ల నువ్వులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి కూడా అనేక పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నల్ల నువ్వులు కూడా ఒక సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. ఎముకలకు, నరాలకు, స్నాయువులకు, చర్మ ఆరోగ్యానికి ఇవి ఎంతో మద్దతును ఇస్తాయి. ఆయుర్వేదంలో నల్ల నువ్వులు ఒక శక్తివంతమైన ఆహార కేంద్రంగా పరిగణించబడతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల శరీరానికి అందే పోషకాల గురించి, శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ఎముకల దృఢత్వానికి..నల్ల నువ్వుల్లో క్యాల్షియం, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా తయారవుతాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల తగినంత శక్తి లభించడంతో పాటు కణజాలాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల నువ్వులు కండరాల మరమ్మత్తుకు, పెరుగుదలకు అవసరమయ్యే ప్రోటీన్, అమైనో ఆమ్లాలను కూడా కలిగి ఉంటాయి. ఈ నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి కణజాలాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి. మొత్తం జీవశక్తికి మద్దతును ఇస్తాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కండరాలు, స్నాయువులు బలంగా తయారవుతాయి.చర్మ ఆరోగ్యానికి..నల్ల నువ్వులు మాత్రమే కాకుండా ఈ నువ్వుల నూనె కూడా సహాయపడుతుంది. నల్ల నువ్వుల నూనె వెచ్చని స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఈ నూనెను రాసుకోవడం ద్వారా రక్తప్రసరణ మెరుగుపడుతుంది. కండరాల నొప్పి తగ్గుతుంది. గాయపడిన లేదా అలసిపోయిన కణజాలాలను వేగంగా మరమ్మత్తు చేయడంలో సహాయపడుతుంది. ఈ నూనె నరాలకు, వెన్నెముకకు పోషణనిస్తుంది. అలసటను తగ్గిస్తుంది. ఈ నూనెను తగిన మోతాదులో చర్మానికి రాసుకోవడం ద్వారా చర్మం మృదువుగా తయారవుతుంది. నల్ల నువ్వులు లేదా వాటి నూనెను క్రమం తప్పకుండా వాడడం వల్ల కీళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కణజాలాల మరమ్మత్తు జరుగుతుంది. మొత్తం శరీరం స్థితిస్థాపకత పెరుగుతుంది. తెల్ల నువ్వుల లాగా నల్ల నువ్వులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు తెలియజేస్తున్నారు.

# శరీర బరువు తగ్గాలని చూస్తున్నారా.. అయితే పసుపును ఇలా వాడండి..



శరీర బరువు తగ్గించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వంటివి అనేకం చేస్తూ ఉంటారు. ఇది అంతా కూడా ఒక పెద్ద ప్రక్రియ అని చెప్పవచ్చు.శరీర బరువు తగ్గించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వంటివి అనేకం చేస్తూ ఉంటారు. ఇది అంతా కూడా ఒక పెద్ద ప్రక్రియ అని చెప్పవచ్చు. ఇవన్నీ చేస్తూనే కొన్ని మూలికలను తీసుకోవడం వల్ల జీవక్రియ వేగం పెరగడం, జీర్ణక్రియ మెరుగుపడడం, ఆకలి తగ్గడం వంటివి జరుగుతాయి. ఇవన్నీ కూడా బరువు తగ్గడానికి మద్దతు ఇస్తాయని చెప్పవచ్చు. బరువు తగ్గడానికి మరింత మద్దతును ఇచ్చే వాటిల్లో ప్రసిద్ధమైనది పసుపు అని చెప్పవచ్చు. పసుపు అందరికీ తెలిసిందే. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పసుపు వాపును తగ్గించడంలో, కొవ్వును తగ్గించడంలో, శరీర బరువును తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.బరువు తగ్గించే లక్షణాలు..పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శోథ నిరోధక లక్షణాలతో పాటు, బరువును తగ్గించే లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. కర్కుమిన్ శరీర ద్రవ్యరాశి సూచిక, బరువు, నడుము చుట్టుకొలతను తగ్గించడం ద్వారా జీవక్రియలను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా కర్కుమిన్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడం ద్వారా శరీర బరువు నియంత్రణలో మరింత ప్రభావవంతంగా పని చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో భాగంగా పసుపును సరైన పద్దతిలో తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకునే వారు పసుపును తీసుకునే సరైన మార్గాల్లో పసుపు నీరు కూడా ఒకటి. ఇది చాలా సులభమైన మార్గం. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ పసుపు, చిటికెడు నల్ల మిరియాల పొడి వేసి కలపాలి. ఈ నీటిని ఉదయం పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది.పసుపు టీ..అదేవిధంగా పసుపు టీని కూడా తయారు చేసి తీసుకోవచ్చు. నీటిలో ఒక టీ స్పూన్ పసుపు, చిటికెడు నల్ల మిరియాల పొడివేసి బాగా మరిగించాలి. తరువాత ఈ నీటిని గోరు వెచ్చగా తాగాలి. ఇలా చేయడం వల్ల శరీర జీవక్రియల వేగం పెరిగి వేగంగా బరువు తగ్గవచ్చు. అలాగే ఒక కప్పు పాలల్లో చిటికెడు నల్లమిరియాల పొడి, ఒక టీ స్పూన్ పసుపు, కొద్దిగా తేనె వేసి కలిపి తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల కూడా సులభంగా బరువు తగ్గవచ్చు. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించడం కూడా చాలా అవసరం. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు పసుపును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం. అలాగే దీనిని మితంగా తీసుకోవాలి. పసుపును అతిగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు



## వీరారెడ్డిపల్లిలో 25 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**పటాన్ చెరు, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):** గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని మొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాల లో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, వీరారెడ్డి పల్లి నుండి ముళ్ళగూడెం వరకు 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శుక్రవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు.. సంక్షేమ పథకాల అమలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గా నర్సింగరావు, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు



పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):** పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి జి.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల. జిన్నారం, బొల్లారం పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస తరగతులను శుక్రవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అత్యంత ముఖ్యమని.. జీవితంలో ఎదగడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏజాజ్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మార్చి 13న పటాన్ చెరులో భారీ నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు





**పటాన్ చెరు, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27 సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఇఫ్తార్ విందులు ప్రతీకలు

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.







**పటాన్ చెరు, ఫిబ్రవరి 27 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఇఫ్తార్ విందులు ప్రతీకలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని మస్జిద్ ఏ అమీనా అలంగీర్ మసీదులో సీనియర్ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, గోపాల్, చంద్రశేఖర్, తలారి రాములు, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

# చీప్ ....లిక్కర్ పాలసీ కేసు !




లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా అన్యాయమా అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.



# అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

- మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

**నంద్యాల,ఫిబ్రవరి27:** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ ఆహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



# కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

**మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా**

**నేను నిర్దోషినని కోర్టు నిరూపించింది**

**నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు**

**కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# వసుదైక కుటుంబంలో విద్వేషపు విషబీజాలు



కొత్త సంవత్సరం ప్రవేశించి పట్టుమని రెండునెలలు కూడా కాలేదు. ప్రజల జీవితాల్లో నూతనత్వం ఏదీ లేకపోగా మానవత్వం మంటగలుస్తున్న ఘటనలు కోకొల్లలు. ఇవి యాదృచ్ఛికమా లేక ఒక పథకం ప్రకారం జరుగుతున్నాయా అనేది నిజంగా అధ్యయనం చేయవలసిన విషయాలు. సంఘటనలన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే, ఇంకా బీజేపీ అనుబంధ సంస్థల వల్ల జరగడం బట్టి ఇవి ప్రేరేపిత చర్యలుగానే భావించవలసి వస్తున్నది. కానీ, ఇది దేశ సమగ్రతను ఇంత కాలంగా దేశంలో అంతర్లీనంగా ఉన్న ఏకత్వ భావనను దెబ్బ తీస్తున్నది. ఒకరకంగా సమాజం విచ్ఛిన్నం జరుగుతున్నట్టుగా కనిపిస్తున్నది.ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా స్కూలు విద్యార్థుల యూనిఫార్మ్ అమ్ముకుంటున్న ఒక డెబ్బయేళ్ల అహ్మద్ అనే వ్యక్తి నడుపుతున్న దుకాణం పేరు బాబా క్లాత్‌స్టోర్స్. యావత్తు దేశం గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉన్న సమయాన ఒక మూక ఆ దుకాణంపై దాడిచేసి ఆ పేరు మార్చాలని బెదిరించింది. బాబా అనే పేరు ముస్లిములు వాడకూడదని వారి వాదన. నిస్సహాయంగా ఉన్న ఆ వ్యక్తికి ఎదురుగా జిమ్ నడుపుతున్న దీపక్ అనే వ్యక్తి ఆ మూకను అడ్డగించి దుకాణదారుడుకి అండగా నిలిచాడు. తెలంగాణలో జరిగిన ఆదివాసి పండుగ మేడారం సమ్మక్క సారక్క జాతరలో కర్నూల్ జిల్లా వెలుగొండ నుండి వచ్చిన వ్యాపారి ఒకరు కోవా బన్లను అమ్ముతున్నాడు. ఒక యూట్యూబర్ వచ్చి ఎక్స్పైరీ డేట్ ఉందా అని, అది ఎలా తయారు చేస్తారని, ఎంత గిట్టుబాటు అవుతుందని అడిగాడు. అంతటితో ఊరుకోకుండా అది తింటే పిల్లలు పుట్టరని దుష్ప్రచారం కూడా చేశారు.కోవా బన్ అమ్ముకునే వలీ దాన్ని వారి కళ్లముందే తిన్నాడు. ఒక చిరు వ్యాపారిపై ఒక యూట్యూబ్ ఛానల్ వివక్షతో చేసిన విషప్రచారంతో అతడి పొట్టకొట్టింది. జాతర మొదట్లోనే తిరుగుముఖం పట్టిన వలీకి బయట సమాజం నుంచి ఎంతో మద్దతు లభించింది. హిందూ జాతరలో ముస్లిములు స్టాల్ పెట్టుకోరా పెట్టుకోకూడదా ఇక్కడ ఉదయించే ప్రశ్న. జనవరి 4న ఒడిశా రాష్ట్రం కాంధమాల్ జిల్లా పర్జంగ్ గ్రామంలో జరిగిన సంఘటన మన లౌకికవాదానికి మచ్చ తెచ్చేది. మనలోని మానవత్వాన్ని ప్రశ్నించేది. ఆ గ్రామంలో పాస్టర్‌గా పనిచేస్తున్న బిపిన్ బిహారి నాయక్‌పై ఇరవై మంది దుండగులు దాడి చేశారు. కాళ్లతో తన్ని ముఖంపై సింధూరం పూశారు. హిందువులను క్రిస్టియన్లుగా మతమార్పిడులు చేస్తున్నాడన్న ఆరోపణపై ప్రార్థన చేస్తున్న అతడిని బయటికి లాగి మెడలో చెప్పులు దండవేసి ఆ గ్రామవీధుల్లో తిప్పారు. చివరికి అతనితో జుగుప్స కలిగించే రీతిలో ఆవు పేడ తినిపించి ఆ పేడ కలిపిన నీరు తాగించడం ఆమానుషత్వానికి పరాకాష్ట.

శనివారం,
ఫిబ్రవరి 28, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరం! – నిపుణులు ఏమంటున్నారో తెలుసా?



ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. ఇది నూతన ఉత్సాహాన్ని, ఏకాగ్రతను పెంచుతుంది. ఇంతే కాకుండా, శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటైన కాలేయానికి రక్షణ అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!రోజువారీ కాఫీ వినియోగాన్ని రెండు కప్పులకు పెంచడం వల్ల, అత్యంత సాధారణ కాలేయ క్యాన్సర్ రకమైన 'హెపటోసెల్యులర్ కార్సినోమా' వచ్చే ప్రమాదం సుమారు 35 శాతం తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది. మద్యపానం, హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×) వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ ఫలితాలు సానుకూలంగానే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.రాత్రి సరిపడా నిద్రపోయిన, పగటిపూట మళ్లీ నిద్ర వస్తోందా? – కారణాలు ఇవే కావచ్చుట!కాఫీ కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని ఎలా తగ్గిస్తుంది? : కాఫీ అనేది కేవలం కెఫీన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటెర్పెనెస్, సహజ యాంటీ ఆక్సిడెంట్లతో సహా వెయ్యికి పైగా జీవక్రియలకు ఉపయోగపడే సమ్మేళనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ సమ్మేళనాలు వాపును తగ్గించగలవని, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నిరోధించగలవని చెబుతున్నారు. అంతేకాదు, లివర్ ఫైబ్రోసిస్ అభివృద్ధిని నెమ్మదింపజేయగలవని, లివర్ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫలితంగా, కాలేయ వ్యాధులు తీవ్రమైతే వచ్చే 'సిర్రోసిస్', కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని కాఫీ తగ్గిస్తుందట.పరిశోధనలు ఏమి చెబుతున్నాయి?1966 నుంచి 2007 మధ్య జరిగిన అధ్యయనాలపై ఆధారపడిన ఒక మెటా–విశ్లేషణ ప్రకారం, రోజుకు రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం 43% తగ్గుతుందని రోజుకు రెండు కప్పుల కెఫీన్ ఉన్న కాఫీ తాగడం వల్ల ఎజజ ప్రమాదం 27% తగ్గగా, అదే పరిమాణంలో కెఫీన్ లేని కాఫీ తాగడం వల్ల ప్రమాదం 14% తగ్గిందని దీవీజీ ఎంత కాఫీ తాగాలి? : ఎంత తాగాలి అనేదానిపై అంతర్జాతీయంగా ఒకే విధమైన సిఫార్సు లేనప్పటికీ, మితంగా తీసుకోవడం వల్ల స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు నుంచి నాలుగు కప్పులు తాగితే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఫిల్టర్ కాఫీ అయినా, ఇన్‌స్టంట్ కాఫీ అయినా ఫలితం ఒకేలా ఉంటుందని అంటున్నారు. అయితే, అతిగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియలో అసౌకర్యం, నిద్రలేమి లేదా గుండె వేగం పెరగడం వంటి దుష్ప్రభావాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇవి వ్యక్తిగత సున్నితత్వంపై ఆధారపడి ఉంటాయని తెలియజేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే, మితంగా కాఫీ తాగడం అనేది కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక సులభమైన మార్గంగా పరిశోధనలు సూచిస్తున్నాయి.ఈ జాగ్రత్తలు తప్పనిసరట :మద్యపానం, ధూమపానం : లివర్? ఆరోగ్యం కోసం కాఫీ తాగుతున్నాం కదా అని మద్యపానం, ధూమపానం వంటివి కొనసాగిస్తే ఎలాంటి ప్రయోజనమూ ఉండదంటున్నారు నిపుణులు. కాఫీ వీటికి ప్రత్యామ్నాయం కాదని చెబుతున్నారు.వైద్య సలహా : గుండె సమస్యలు, తీవ్రమైన ఆందోళన, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు లేదా గర్భిణులు కాఫీ విషయంలో డాక్టర్ల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.జీవనశైలి : ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, సరైన బరువు మెయింటెయిన్ చేస్తూ, రెగ్యులర్?గా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. ఇవన్నీ చేస్తూ కాఫీ తాగితే ఒక అదనపు రక్షణగా ఉంటుందని, అలానే భావించాలని సలహా ఇస్తున్నారు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# దంపతుల మధ్య కోపతాపాలు తగ్గాలంటే! – ఈ టిప్స్ పాటించాలంటున్న నిపుణులు!



వైవాహిక జీవితంలో కోపతాపాలు, అలకలు సహజం. అయితే, ఇవి టీకప్పులో తుపానులా సమసిపోతేనే బాగుంటుంది. హద్దు దాటితే మాత్రం బంధానికే ముప్పు వాటిల్లో ప్రమాదం ఉంటుంది. అందుకే, నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. భాగస్వామి కోపంతో ఉన్నప్పుడు వాళ్ల దగ్గర కొన్ని విషయాలను అస్సలు ప్రస్తావించకూడదని సూచిస్తున్నారు. ఈ టిప్స్ పాటిస్తే దాంపత్య బంధం ఆనందంగా సాగుతుందని చెబుతున్నారు. మరి, ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!నీ వల్ల కాదు : గొడవ జరిగినప్పుడు భార్యాభర్తలిద్దరూ ఒకరిపై ఒకరు పీకల్లోతు కోపంతో ఉంటారు. ఇలాంటప్పుడు ఎదుటివారిలో ఉండే ప్రతికూలతలు, లోపాలన్నీ గుర్తుకొస్తుంటాయి. ఒక రకమైన అసహనానికి లోనవుతుంటారు. 'నీ వల్ల ఏదీ కాదు', 'నువ్వెప్పుడూ నన్ను సంతోషంగా ఉంచలేదు', 'నీకు స్వార్థం ఎక్కువ' ఇలాంటి మాటలు మన ప్రమేయం లేకుండానే దొర్లుతుంటాయి. కానీ, ఇలాంటి మాటలు అవతలి వారి కోపాన్ని మరింతగా పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తద్వారా గొడవ పెద్దదవడం తప్ప మరే ప్రయోజనమూ ఉండదని చెబుతున్నారు. దీంతో ఇద్దరి మధ్యా ఒక్క రోజులో ముగిసిపోయే కోపతాపాలు, రోజుల తరబడి కొనసాగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే, కోపంతో ఉన్న భాగస్వామి దగ్గర ఎంత సంయమనం పాటిస్తే అంత మంచిదని సూచిస్తున్నారు. ఈ క్రమంలో తప్పైనా, ఒప్పైనా అవతలి వారి కోపం తగ్గే దాకా కామ్‌గా ఉండడం మేలని సలహా ఇస్తున్నారు. ఇక కూల్ అయ్యాక అన్ని విషయాలూ కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతందని తెలియజేస్తున్నారు." డబ్బులు ఊరికే రావు" ఇలా చేశారంటే మీ టూర్ ప్లాన్ సక్సెస్ – నిపుణులు సూచిస్తున్న చిట్కాలివే!వాళ్ల ప్రస్తావన వద్దు : దంపతుల మధ్య జరిగే గొడవల్లో ఎక్కువ శాతం మూడో వ్యక్తి ప్రస్తావన వల్లే జరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, భార్యాభర్తలు తమ గొడవల మధ్యలో అత్తింటి వారి ప్రస్తావన తీసుకురావడం, వారిని విమర్శించడం చేస్తుంటారు. దీని వల్ల భాగస్వామి కోపం కట్టలు తెంచుకునే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇది దంపతుల మధ్య భేదాభిప్రాయాల్ని మరింతగా పెంచచ్చని అంటున్నారు. కాబట్టి, ఆలుమగలు మధ్య గొడవలుంటే వారే పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. అంతేకానీ, అన్నింటికీ కారణం మూడో వ్యక్తే అని నిందించడం వల్ల దంపతుల మధ్య అనుబంధం దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.రెచ్చగొడుతున్నారా? : అసలే గొడవై భార్యాభర్తల మధ్య దూరం పెరిగినప్పుడు.. దాన్ని పరిష్కరించకుండా, కొంతమంది అవతలి వారిని మరింత రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుంటారు. మాటలు, చేతలతో వాళ్ల సహనాన్ని పరీక్షిస్తుంటారు. ఈ క్రమంలో వాళ్లకు నచ్చని పనులు చేయడం, నచ్చని వ్యక్తులతో మాట్లాడడం లాంటివి చేస్తుంటారు. నిజానికి, ఇది గొడవకు పరిష్కారం చూపడమేమోగానీ, ఇద్దరి మధ్య దూరం మరింత పెరిగేలా చేస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి, కోపంలో ఉన్న భాగస్వామిని శాంతపరిచేందుకు ప్రయత్నించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఓ మెట్టు దిగాలని చెబుతున్నారు.

# ఊరూరు తిరుగుతూ తన కల్యాణానికి తానే పిలుపునిచ్చే నరసింహా స్వామి- అహోబిలం బ్రహ్మోత్సవాల విశేషాలివే!



కృత యుగంలో హిరణ్యకశ్యపుని సంహారం కోసం శ్రీ మహావిష్ణువు ఉగ్ర నరసింహ అవతారం దాల్చిన సంగతి తెలిసిందే! రాక్షస సంహారం తర్వాత నరసింహ స్వామి కొలువైన క్షేత్రం అహోబిలం నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన పవిత్ర పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. అహోబిలం నల్లమల్ల అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై ఉన్న దివ్య ధామం. ఫిబ్రవరి 20 నుంచి అహోబిలం నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ క్రతువులో జరిగే కల్యాణానికి స్వామి వారు ఊరూరు తిరుగుతూ తన పెళ్ళికి తానే పెళ్ళిపిలుపు అందించనున్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఉత్సవాలైన పార్వేట ఉత్సవం, అహోబిలం స్వామి వారి కళ్యాణం విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.అహోబిలం క్షేత్ర విశిష్టతనవ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రాశస్త్యం పొందిన అహోబిలం 108 దివ్యదేశాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు రాక్షస రాజైన హిరణ్యకశ్యపుని సంహరించేందుకు సగం మనిషిగా ఇంకో సగం సింహం రూపంలో అవతరించడంతో స్వామి ఉగ్ర రూపాన్ని చూసి దేవతలు అహో! ఏమి బలం!, అహోబలం! అని ఆశ్చర్యంతో పొగిడారంట! అందుకే ఈ క్షేత్రానికి అహోబిలం నరసింహ స్వామి దేవాలయంగా పేరు వచ్చింది అని చెబుతారు. ప్రతీ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి నుంచి పౌర్ణమి వరకు నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ సందర్భంగా నరసింహుని పార్వేట ఉత్సవం 45 రోజుల పాటు కన్నుల పండుగగా జరుగుతుంది.

పార్వేట ఉత్సవం చరిత్ర'పరి' అంటే గుర్రం. స్వామి వారు క్రూరమృగాల్ని వేటాడడానికి గుర్రంపై అరణ్యాలకు బయల్దేరడాన్ని 'పారువేట' అంటారు. మరోవిధంగా, దుష్టశిక్షణ, శిష్టరక్షణకు దేవదేవుడు సాగించే పర్యటననే పార్వేట ఉత్సవం అని అంటారు. పూర్వం అహోబిలం మఠం ప్రథమ పీఠాధిపతితో స్వామి వారు "నన్ను గ్రామ గ్రామానికి తీసుకెళ్లండి. భక్తులకు నా పాదాలు ఆశ్రయించే అవకాశం కల్పించండి' అని ఆదేశించారని, అలాగే నా పెళ్లికి నా భక్తుల్ని నేనే స్వయంగా ఆహ్వానిస్తానని" కూడా చెప్పినట్లుగా అహోబిలం క్షేత్ర మహత్యంలో వివరించి ఉంది. స్వామివారి ఆదేశం మేరకు అహోబిలం మఠం ప్రథమ పీఠాధిపతి శఠగోపం యతీంద్ర మహాదేశికన్ ఈ బృహత్కార్యానికి శ్రీకారం చుట్టాడు. ఆనాటి నుంచి నేటి వరకు పార్వేట ఉత్సవాలు 45 రోజుల పాటు 35 గ్రామాల్లో వైభవంగా జరుగుతాయి. పార్వేటోత్సవాలకు కొనసాగింపుగా బ్రహ్మోత్సవాలు చివరగా జరిగే గరుడోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

పార్వేటోత్సవాల వెనుక ఇతిహాస గాథ

హిరణ్యకశ్యపుని సంహారం తరువాత నరసింహ స్వామి వీరావేశంతో నల్లమల అటవీ ప్రాంతంలో సంచరిస్తుంటాడు. ఎంతకూ ఆయన ఉగ్రత తగ్గదు. ఆ సమయంలో నరహరికి చెంచులక్ష్మి తారసపడింది. ఆమెను చూడగానే స్వామి ప్రసన్నుడవుతాడు. ఆమెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. అయితే చెంచులు తమ ఆడబిడ్డను వివాహం చేసుకోవాలంటే 'ఓలి'గా అంటే కట్నంగా ఏమి సమర్పిస్తావని స్వామిని అడుగుతారు. అప్పుడు స్వామి పారువేటు ఉత్సవాల్లో భక్తులు సమర్పించే ధాన్యాన్ని కట్నంగా ఇస్తానని హామీ ఇచ్చి చెంచులక్ష్మిని వివాహమాడతాడు. అలా చెంచులక్ష్మిని వివాహం చేసుకోవడానికి స్వామి గుర్రమెక్కి పార్వేటోత్సవాలలో గ్రామాలు తిరిగి భక్తులు సమర్పించే ధాన్యాన్ని స్వీకరించడం ఆనవాయితీగా వచ్చింది. ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతుండడం విశేషం. అలా ఓలి కోసం స్వామి గ్రామాలు తిరుగుతూ తన పెళ్లికి గ్రామస్థులను స్వయంగా ఆహ్వానించడం కూడా ఈ పార్వేటు ఉత్సవంలో భాగం.పారువేటోత్సవాల శోభస్వామి పారువేటోత్సవాలకు వచ్చే గ్రామాలలో తెలుపుకు ప్రాధాన్యం ఉంటుంది. గ్రామాల్లో ఈ 45 రోజులు ఎటు చూసినా శ్వేత వర్ణం దర్శనమిస్తుంది. పారువేట ఉత్సవాలలో భాగంగా స్వామివారి పల్లకి ఎగువ అహోబిలం నుంచి కిందకు దిగుతుంది. బాచేపల్లిలో ప్రారంభమయ్యే ఈ ఉత్సవం రుద్రవరం గ్రామానికి చేరడంతో ముగుస్తుంది. స్వామి పారువేట వేడుకలు జరిగే 45 రోజులు గ్రామాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంటుంది. స్వామి తమ ఊరికి వచ్చాడని గ్రామ ప్రజల్లో పట్టరాని ఆనందం అవధులు దాటుతుంది. దాదాపు 600 సంవత్సరాలుగా ఈ ఉత్సవం నిరాటంకంగా కొనసాగడం స్వామి మహిమే అని స్థానిక ప్రజలు భక్తిపారవశ్యంతో చెబుతారు. ఈ సందర్భంగా స్వామి పల్లకి మోయడానికి భక్తులు పోటీపడతారు. ఎంత పెద్ద ఉన్నతాధికారైనా సరే నిమిషం కాలమైనా స్వామి పల్లకి మోయాలని తహతహలాడుతారు.రానున్న అహోబిలం నరసింహుని పార్వేట ఉత్సవాల్లో పాల్గొనడానికి మనం కూడా తరలి వెళ్దాం. స్వామివారి కల్యాణాన్ని కన్నులారా వీక్షిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు- పూర్తి వివరాలు మీ కోసం!





ఫాల్గుణ మాసంలో ప్రతి నరసింహ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఒకటి రెండు రోజుల తేడాతో దాదాపు అన్ని నరసింహ క్షేత్రాల్లో ఇదే మాసంలో బ్రహ్మోత్సవాలు జరగడం విశేషం. ఇప్పటికే ఇటు యాదగిరి గుట్ట, అటు అహోబిలంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తరిగొండ నరసింహ స్వామి క్షేత్రంలో కూడా బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి? ఏ రోజు ఏ ఉత్సవం జరగనుంది తెలుసుకునే ముందు తరిగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ విశేషాలు కూడా ఈ కథనంలో తెలుసుకుందాం.పెరుగు కుండలో దర్శనమిచ్చిన నరసింహుడు

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో శ్రీ తరిగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వెలసి ఉంది. పూర్వం తరిగొండ ప్రాంతాన్ని 'తరికుండ' అని పిలిచేవారు. ద్రవిడ భాషలో 'తైర్' అంటే పెరుగు అని అర్థం. పూర్వం ఈ గ్రామంలోని ఓ స్త్రీ పెరుగు చిలుకుతున్నప్పుడు పెరుగు కుండలో సాలగ్రామ రూపంలో లక్ష్మి నరసింహ స్వామి దర్శనమిచ్చాడంట! అదే సమయంలో ఆ గ్రామంలో నివసించే ఒక భక్తునికి స్వామి కలలో సాక్షాత్కారమిచ్చి తనకు ఆలయం నిర్మించి పెరుగు కుండలో దొరికిన తన సాలగ్రామాన్ని ప్రతిష్ఠించమని చెప్పాడంట! స్వామి ఆదేశం మేరకు నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి స్వయంభువుగా పూజలందుకుంటున్నాడు. 'తరికుండ' కాలక్రమేణా తరిగొండ గా మారింది.సత్యపీఠంతరిగొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో దుర్వాస మహర్షి సత్య పీఠాన్ని ఏర్పాటు చేసాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. నరసింహ స్వామి ఆలయం వెలుపల స్వామికి ఎదురుగా ఉన్న ఈ బలిపీఠం వద్ద ఎంత ఘోరమైన నేరాలు చేసిన వారైనా సరే తమ తప్పును ఒప్పుకొని తీరాల్సిందే! అందుకే తప్పు చేసినవారు ఇక్కడ ప్రమాణాలు చేయడానికి భయపడతారు. కాణిపాకంలో వలే తరిగొండ క్షేత్రం కూడ సత్య ప్రమాణాలకు నెలవుగా మారింది.

బ్రహ్మోత్సవాలుతరిగొండలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం శుద్ధ సప్తమి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 23, సోమవారం నుంచి మార్చి 4, బుధవారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఏ రోజు ఏ ఉత్సవం జరుగనుందో తెలుసుకుందాం.

బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్

23 ఫిబ్రవరి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది.

24, ఫిబ్రవరి మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుంది, రాత్రి హంస వాహన సేవ జరుగనుంది.

25, ఫిబ్రవరి బుధవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహన సేవలు జరగనున్నాయి.

26, ఫిబ్రవరి గురువారం ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహన సేవలు జరగనున్నాయి.

27, ఫిబ్రవరి శుక్రవారం ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి పెద్దశేష వాహనసేవలు జరగనున్నాయి.

28, ఫిబ్రవరి శనివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి గరుడ వాహన సేవలు జరగనున్నాయి.

మార్చి 1, ఆదివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం జరుగుతుంది. తిరిగి సాయంత్రం కల్యాణోత్సవం జరుగుతుంది.

మార్చి 2, సోమవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం జరుగుతుంది.

మార్చి 3, మంగళవారం ఉదయం రథోత్సవం జరుగుతుంది. ఈ రోజు రాత్రి చంద్ర గ్రహణం కారణంగా ఉత్సవ నిర్వహణ జరగకపోవచ్చు.

మార్చి 4, బుధవారం ఉదయం వసంతోత్సవం అనంతరం చక్రస్నానం జరుగుతాయి. అదే రోజు రాత్రి జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

తరిగొండ శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. బ్రహ్మోత్సవ వైభవాన్ని కళ్లారా వీక్షిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాలలో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# సుదర్శన యాగం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ దంపతులు..



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 28**పరిగి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలి రోజు నిర్వహించిన 54 యజ్ఞగుండములతో జరిగిన శ్రీ సుదర్శన యాగంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ,సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రజల శ్రేయస్సు, పరిగి ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో యాగంలో పాల్గొన్నారు.

# శ్రీ రేణుక టీ రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 28 పరిగి డివిజన్ :**స్వగ్రామం దోమ మండలంలోని శివారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండాలని,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సౌహార్ధాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ప్రజలందరూ పెద్ద ఎత్తున వార్షికోత్స వాల్లో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ గ్రామ కమిటీ

**జై భీమ్ జై స్వేరోస్...**



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 28:** స్వేరోస్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిగి మండలానికి చెందిన బర్కత్పల్లి గ్రామంలో స్వేరోస్ గ్రామ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. అందులో స్వేరోస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా బి.అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.అనంతయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఏర్పాటు చేసినటువంటి గ్రామ కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేసి స్వేరో ఆశయాలను నెరవేర్చే విధంగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే ప్రధాన అంశాలను గురించి వివరిస్తూ చేయదలచినటువంటి ఎజెండా అంశాలను వివరించడం జరిగింది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ అన్న నిత్య కార్యాచరణ ఏ విధంగా ఉండాలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్వేరోస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మీ రాజేష్ స్వేరో, ఉపాధ్యక్షులు నరేందర్ స్వేరో, నూతన గ్రామ కమిటీ స్వేరో సభ్యులు, గ్రామ యువత పెద్దలు పాల్గొన్నారు.స్వేరోస్ వికారాబాద్ జిల్లా కమిటీ

# రైతులు మార్కెట్ యార్డులో తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి 27:**రైతులు మార్కెట్ యార్డులో తమ వ్యవసాయం ఉత్పత్తులను అమ్ముకోవ డానికి గేట్ ఎంట్రీ నమోదు తప్పనిసరి శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరములో వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషన్ ఏజెంట్లు, కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్ముకోవడానికి ఇ-నామ్ 2.0 నూతన సాఫ్ట్వేర్ ఆవిష్కరిస్తున్నందున జిల్లాలోని రైతులందరూ ఇ-నామ్ 2.0 నూతన సాఫ్ట్వేర్ లో తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకొనుటకు గేట్ ఎంట్రీలో రిజిస్ట్రేషన్ చేయుట కొరకు తమ యొక్క ఆధార్ కార్డ్ మరియు ఫోన్ నంబర్ను మార్కెట్ యార్డుకి తీసుకొని రావలసినదిగా విజ్ఞప్తి చేశారు.ఇట్టి విషయమై కమీషన్ దారులు, మార్కెట్ సిబంది, అందరూ ఒకరికి ఒకరు సహకరించుకొని, రైతు పేరు నమోదు చేయించి ఎటువంటి ఇబంధులు కలుగకుండా చూడవలసిన బాధ్యత మీ అందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ,సూర్యాపేట వ్యవసాయ శాఖ మార్కెట్ సెక్రెటరీ పసియుద్దీన్ తిరుమలగిరి సెక్రెటరీడి.సురేష్,సూర్యాపేట వ్యవసాయ కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, తిరుమలగిరి ఎస్ నరసింహులు

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ







**శంకరపట్నం: /ఫిబ్రవరి/27:** శంకరపట్నం మండలం తాడికల్ రైతు వేదికలో గత ఐదు రోజుల నుండి ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి.మండలంలోని 12 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు.అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను కూడా అందించారు.శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులు ఎంపీడీవోను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్,గ్రామ సర్పంచ్ సుజాత-తిరుపతి,ట్రైనర్స్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

**పసిబిడ్డ హంతకులపై కేసు నమోదు చేయాలి**
**తల్లమల్లహసేన్**
**మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

**సూర్యాపేట జిల్లా :**నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఫిబ్రవరి 18వ తేదీన జరిగిన మల్లన్న జాతరలో సిలికేశ్వరం గణేష్ తల్లి చంద్రకళ భార్య మౌనిక అక్క కీర్తి దేవుని దర్శనం కోసం వెళ్లారు వీరిని కులం పేరుతో దూషించి దౌర్జన్య దాడి చేసి గణేష్ కూతురు రెండు నెలల పసిపాప బిడ్డను ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులైన ఉంద్యాల శ్రీనివాసరెడ్డి సంఘం మధుసూదన్ రెడ్డి గొంది శ్రీకాంత్ రెడ్డి సంగం విష్ణువర్ధన్ రెడ్డి గొంది శ్రీకాంత్ రెడ్డి కటికే నరేష్ కంకణాల సతీష్ రెడ్డి కంకణాల తుకారాం రెడ్డి లు కంకణాల మదన్ రెడ్డి కులం పేరుతో దూషించి దౌర్జన్యంగా దాడి చేసి మానవ మృగాల ప్రవర్తించి రెండు నెలల పసిబిడ్డను హత్య చేశారు. మహిళలు అని చూడకుండా నానా బూతులు తిట్టి అవమానించారు. ఇదేమిటని సోషల్ మీడియాలో ప్రశ్నించిన సిలికేశ్వరం గణేష్ ను మూడున్నర గంటలు ఒక గదిలో నిర్బంధించి విపరీతంగా చితకబాదారు. తన భర్తను కొట్టొద్దు అంటూ కాళ్ళ మీద పడి



అతని భార్య మౌనిక బతిమిలాడి వేడుకున్న కాళ్లతో తన్నారే కానీ కనీసం కనికరించలేదు. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడిచిన గాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంతవరకు స్పందించకపోవడం విచారకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కులం పేరుతో బీసీలపై దాడులు జరగటం బాధాకరం ఈ విషయంపై ఎందుకు మౌనంగా ఉన్నారని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది తల్లమల్ల హసేన్ ప్రశ్నించారు

సంఘటనపై శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారులి

ఈ ధర్నా లో పాల్గొన్న మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది తల్లమల్ల హసేన్. కెవిపిఎస్ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, తెలంగాణ మాదిగ జన సమితి అధ్యక్షులు ఊట్కూరు సైదులు మాట్లాడుతూ కుమ్మెర ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని పసిబిడ్డ హత్య కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు

ఈ ధర్నా కార్యక్రమంలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోల్లెద్దు వినయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నామా వేణు రాష్ట్ర కార్యదర్శి కాశిమల్ల వెంకట నరసయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటనకు నిరసన తెలిపిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు.

**(ఎల్ భీ నగర్ ) ఫిబ్రవరి 27** మొన్నటి సమస్య ఆంధ్ర తెలంగాణ సమస్య అని ఆంధ్ర పాలకులు దోచుక తింటున్నారని మన అధికారం ఉద్యోగాలు, నీళ్లు, ఉపాధి, లాక్కుంటున్నారని 15 సంవత్సరాలు పోరాడి తెలంగాణ తెచ్చుకునీ మన పాలకులే అని నమ్మి 10 సంవత్సరాలు అధికారం కట్టబెడితే కమిషన్లకోసం ప్రాజెక్టులు అని 9 లక్షల కోట్ల అప్పులు చేసి 4 కోట్ల ప్రజల పైన భారం పెట్టి లక్షల కోట్లు దోచుకొని దుర్వినియోగం చేసిన పాపం గత ప్రభుత్వం మోసం చేసిందని ఇ ప్రభుత్వన్ని తెచ్చుకుంటే ఇంకా కొంచెం అప్పులను పెంచి పేదల ఇండ్లు భూముల పైన పడి లాక్కుని వారిని హింసించడం ఎంతవరకు న్యాయం. అందుకే దోపిడీ పాలనను తరిమి కొట్టాలి కావున 100కు 100 శాతం బిసి ఎస్సి ఎస్టీ మైనారటీలు ఏకం కావాలి దోపిడీ పాలకులను తరిమికొట్టాలి ఇకనైనా మెలుకుందాం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్ భీ నియోజకవర్గం రంగారెడ్డిజిల్లా ప్రధానకార్యదర్శి కోట్ల వాసుదేవ్ మరియు ఎన్ టి ఆర్ నగర్ డివిజన్ అధ్యక్షులు సంపత్ బుద్దారం తెలియజేయడం జరిగింది.



# సత్య భారతి హాల్లో ప్రత్యేక కంటి వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సు ఏర్పాటు

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 28:**తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రూపొందించిన 'అరైవ్--అలైవ్' ( ఎర్రివే అలివేలు ) కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యభారతి హాల్లో ప్రత్యేక కంటి వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన ఉన్నప్పటికీ, వాహనదారులు ప్రదర్శించే చిన్నపాటి నిర్లక్ష్యం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల ప్రాణాలు మాత్రమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా డ్రైవర్ల చేతుల్లోనే ఉంటాయని ఎస్పీ తెలిపినారు. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఎదుటివారిని కూడా సురక్షితంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, అదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు



రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉంటుందని ఎస్పీ గారు సూచించారు. అందువల్ల డ్రైవర్లందరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆటో, కార్, బస్సు, లారీ డ్రైవర్లు, విద్యార్థులు మరియు యువతతో కలిసి ఆమె రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ శిబిరంలో ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే, కార్యక్రమంలో పాల్గొన్న మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, సబ్ డివిజన్ ఎస్.ఐలు, డ్రైవర్ యూనియన్






సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే - పేరెంటుకు జైలు జరిమాన- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట జిల్లా :**సూర్యాపేట పట్టన్లో లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ చిన్న పిల్లలు వాహనాలు తొలకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసే నేరమని, పిల్లలురోడ్డు ప్రమాదాలకు గురైనా, కారనమైనా తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలు ఇస్తే పిల్లల్లా సరదా కాస్త విషాదమవుతుందని సూచించారు. అనేకచోట్ల మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు నమోదు అవుతూ చాలామంది




పిల్లలు మృత్యువాత పడుతున్నారని వికలాంగులుగా అవుతున్నారని గుర్తు చేశారు. కావున తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు




ఇవ్వకూడదని కోరారు. మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మైనర్ డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే అలాంటి వారిపై మరియు ప్రోత్సహిస్తున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 25రోజుల నుండి మూతపడ్డ హెటీగూడ పాఠశాల మనలక్ష్యం దినపత్రిక వార్తకు స్పందన.

**తెరుచుకున్న హెటీగూడ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల. స్పందించిన అధికారులకు విద్యార్థుల తల్లి దండ్రులు కృతజ్ఞతలు.**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 27,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల పరిధిలోని హెటీగూడ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పదవి విరమణ పొందినందున,గత 25రోజుల నుండి మూతపడి విద్యార్థులకు ఉపాధ్యాయుడు లేనందున విద్యాబోధన లేక విద్యార్థులు ఆందోళన చెందుతూ...అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్న వార్త మనలక్ష్యం దినపత్రిక లో ప్రచురితం అవ్వగా ఆధికారులు స్పందించి ఉపాధ్యాయుని నియమించినందుకు విద్యార్థుల తల్లి దండ్రులు హర్శ్యం వ్యక్తం చేస్తూ ర్లక్ష్యం దినపత్రిక రిపోర్టర్ కి, అధికారులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్వులు పాల్గొన్నారు.


Date : 27-02-2026

Govt TWPS ETIGUDA

Charge List

1) Admission Register
2) Teachers and students Register
3) M.D.M Register
4) Old Teachers and students Register
5) Bank Pass Book A/C 110024764360
6) Cash Book Register
7) Visitors Register
8) Movement Register
9) Casual leave Register
10) P.T.M Register
11) Distribution Text book and uniforms Register
12) Record Sheet Book
13) Bonafide Certificate Book
14) Daily General Attendance Register
15) Chairs --- 4
16) Table ----2
17) School H.M and chairmen round sheel
18) National flag
19) Playing materials
20) Alamara

GOVT. T.W.P.S ETIGUDA MDL:BEJJUR DIST: KUMURAMBHEEM ASF

HEADMASTER Govt.T.W.P.S ETIGUDA Mdl:BEJJUR 504 299 Dist:Kumuramb...

Head Master
Govt TWPS ETIGUDA

## కాంగ్రెస్ అభివృద్ధికి ఆకర్షితులై 50 మంది కార్యకర్తలు పార్టీలో చేరిక




**మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఫిబ్రవరి 27** వివేక్ వెంకటస్వామి సమక్షంలో చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల కు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరినట్లు తెలిపారు.సుద్దాల గ్రామ సర్పంచ్ డొంగిరి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్తగా చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరం గా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని మరిం త బలోపేతంచేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు

## తెలంగాణలో సైబర్ నేరలపై ఆపరేషన్ క్రాక్ డౌన్ ప్రారంభం.




**హైదరాబాద్ : ఫిబ్రవరి 27,** తెలంగాణ లో సైబర్ నేరాలపై ఆపరేషన్ క్రాక్‌డౌన్ ప్రారంభం.. మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై రాష్ట్రవ్యాప్తంగా భారీ తనిఖీలు.. నేరాలకు లింక్ అయివున్న వేలాది ఖాతాలు.. కొన్ని నెలల పాటు దశలవారీగా సాగనున్న ఆపరేషన్.. జిల్లా పోలీస్ యూనిట్లు, కమిషనరేట్లతో కలిసి ఆపరేషన్.. తొలి దశలో 16 జిల్లాల్లోని మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై దృష్టి....

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు:సాలూరు టౌన్ పోలీస్



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 27,**సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ సాలూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించ బడింది. ఈ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనం నడిపిన 7 మంది డ్రైవర్లపై కేసులు న ఎ ా ా ద ు ు చేశారు.నమోదైన కేసుల్లో నిందితులను గౌరవనీయ న్యాయస్థానం జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు,సాలూరు ముందు హాజరుపరచగా, మేజిస్ట్రేట్ వఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు.మొత్తం 7 కేసుల్లో కలిపి 70 వేలు జరిమానా విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని సాలూరు టౌన్ పోలీసులు వాహనదారులకు కఠినంగా హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని మన లక్ష్యం న్యూస్ దినపత్రిక కు తెలిపారు.

# రాజకీయాల్లోకి,విద్యావంతులు, నైతిక నాయకులు,యువకులు రావాలి...

### కృష్ణ రాంటేకి పిలుపు....



**కొమరం బీమ్ ఆసిఫాబాద్: ఫిబ్రవరి 27** భారతదేశం ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం. ప్రజల చేత ఎన్నుకోబడే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి. అయితే ప్రస్తుతం రాజకీయాల్లో డబ్బు, మద్యం, అవినీతి ప్రభావం పెరుగుతోందని రాష్ట్ర వనరుల వ్యక్తి కృష్ణ రాంటేకి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావంతులు, నైతికంగా నిజాయితీ గల వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఎందుకు విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి?సమాజ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టే నాయకులు ప్రజా సమస్యలను సమర్థంగా అర్థం చేసుకొని పరిష్కార మార్గాలను చూపగలరు. నిజాయితీ, పారదర్శకత వంటి విలువలను కాపాడుతూ ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా మార్చగలరు. సామాజిక అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, అవినీతి నిర్మూలన వంటి అంశాల్లో వారు కీలక పాత్ర పోషిస్తారని కృష్ణ రాంటేకి అభిప్రాయపడ్డారు. డబ్బు, మద్యం ప్రభావం -- ప్రజాస్వామ్యానికి ముప్పు ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ప్రభావం పెరగడం వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఇది అవినీతిని పెంచి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని, సామాజిక అభివృద్ధి మందగింపుకు కారణమవుతోందని అన్నారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత ప్రయోజనాలు ముందుకు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.మార్పు కోసం తీసుకోవాల్సిన చర్యలు విద్యావంతులను రాజకీయాల్లోకి రానిచ్చే వాతావరణం కల్పించాలి.పాఠశాల స్థాయి నుంచే నైతిక విలువలపై దృష్టి పెట్టాలి.అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజల్లో రాజకీయ అవగాహన పెంచి బాధ్యతాయుత ఓటింగ్‌కు ప్రోత్సహించాలి.భారత ప్రజాస్వామ్యం బలపడాలంటే విద్యావంతులు, నైతికంగా నిజాయితీ గల నాయకులు ముందుకు రావాలని, ప్రజలు కూడా విలువల ఆధారంగా నాయకులను ఎన్నుకోవాలని కృష్ణ రాంటేకి పిలుపునిచ్చారు.

# ముద్ర లోన్స్ పై అవగాహన కార్యక్రమం

### రిసోర్స్ పర్సన్ గా హాజరైన కమలాకర్





**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల జాతీయ సంస్థ, ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెంటర్ ఆదిలాబాద్ ద్వారా సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ర్యాంప్ పథకం కింద ప్రధానమంత్రి ముద్ర యోజన పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఈడీసీ మేనేజర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఈడీసీ సూపర్డెంట్ సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్ కొండగుర్ల కమలాకర్(సిఎఫ్ఎల్ కౌన్సిలర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ కమలాకర్ ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం గురించి, లోన్స్ రకాలు, అర్హులు, విధివిధానాల గురించి, దరఖాస్తు విధానం, ప్రాజెక్టు ప్రణాళిక, లోన్ క్యాటగిరి రంగాలు, బ్యాంకు రుణాల ప్రాముఖ్యత, రుణాలు తిరిగి చెల్లింపులు, సిబిల్ స్కోర్ మరియు తదితర అంశాలపై విస్తృతంగా మార్గదర్శనం చేశారు. మనిషి ఆలోచన, పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే వ్యాపార రంగంలో సులువుగా ఆర్థికంగా ఎదుగా వచ్చాను అన్నారు. ముద్ర పథకం నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు నూతనంగా ఏర్పాటు చేసే వాటితో పాటు ఇదివరకు ఉన్న వ్యాపారాలను వృద్ధి చేయడానికి ఆకాశం కలదని అన్నారు. ముద్ర పథకం నందు 50 వేల నుండి మొదలుకుంటే 20 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. డబ్బు సంపాదించి పొదుపు చేసుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడి సంతోషంగా ఉంటాయని అన్నారు. పృథ్వీరాజ్ నాయక్ మాట్లాడుతూ యువతి యువకులకు వ్యాపార ఉత్సాహం పెంపొందించి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి నిరంతరం ప్రేరణ కలిగించేటట్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిసి అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ్, యూత్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం మంత్రి వివేక్ వెంకటస్వామి



**చెన్నూరు : ఫిబ్రవరి 2026** వివేక్ వెంకటస్వామి చెన్నూరు మున్సిపాలిటీలో నూతనం గా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు .మంత్రి మాట్లాడుతూ చెన్నూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించి మున్సిపాలిటీలో బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు.చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు రూ.50 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనేక వార్డుల్లో బోర్‌వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించిన మంత్రి, చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుంచి శుద్ధజలాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. త్వరలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు కూడా చేపడతామని వెల్లడించారు.పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో గోదావరి ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు.మున్సిపాలిటీలో 100 కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాల రైతులకు సుమారు రూ.18 కోట్ల పరిహారం మంజూరు చేసి పంపిణీ చేసినట్లు వివరించారు.మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కోటి ఇరవై లక్షల రూపాయలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

చెన్నూరులోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

## పరిశుభ్రమైన సాలూరు కోసం కృషి చేస్తున సాలూరు పురపాలక సంఘం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 27,** స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర లక్ష్యంతో జిల్లా కలెక్టర్ పార్వతీపురం మన్యం వారి ఆదేశాలు మేరకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.కమిషనర్ టి.టి రత్నకుమార్ సూచనలు అనుసరించి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్. బాలకృష్ణ పర్యవేక్షణలో స్వచ్ఛ సర్వేక్షన్-2026 ధ్యేయంగా మహిళ పారిశుద్ధ్య కార్మికులను 4 గ్రూపులుగా వేరు చేసి సాలూరు మున్సిపాలిటీ ప్రధాన రహదారులను పరి శుభ్రంగా తుడిపించడం జరిగింది. షాపుల నుండి వచ్చిన వ్యర్థాలను, ఇండ్ల నుండి వచ్చిన వ్యర్థాలను తప్పకుండా డస్ట్ బిన్స్ వేసి పురపాలక సంఘ కార్మికులకు అందివ్వాలని కోరారు. ప్రజలందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన సాలూరు గా స్వచ్ఛ సాలూరుగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శు క్రవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ, శానిటరీ సచివాలయ సెక్రటరీలు ,సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్‌పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్‌నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో ముడు వన్డేల సిరీస్‌ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.






## రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్
# అనారోగ్యంతో మృతి

టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పోందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్‌కు రింకూ దూరమయ్యారు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్‌ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్‌లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్ను ఆ మ్యాచ్‌లో ఓపెనింగ్ చేశాడు.రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్ డెలివరీ మ్యాన్‌గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్‌పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు.

# అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు




టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్‌పై మేనేజ్‌మెంట్‌కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్, తన మెంటార్ యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్‌స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్‌లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్‌పై కూడా యూవీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముంగించావు' అని హార్దిక్‌ను ప్రశంసించగా, 'స్పీడ్‌స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్‌కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్ లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్‌పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్ తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు.గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

# పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్‌కు అశ్విన్ కౌంటర్



టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిది అసూయపడే బ్యాట్ స్వింగ్ అని కొనియాడాడు. అభిషేక్ శర్మ గాలిగాడంటూ పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలకు అశ్విన్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులతో 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగులతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ఈ మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మను కొనియాడుతూ... మహమ్మద్ అమీర్‌కు కౌంటరిచ్చాడు. 'అభిషేక్ శర్మను 'స్లాగర్'(బంతిని విచక్షణారహితంగా బాదే వ్యక్తి) అని పిలుస్తూ మహమ్మద్ అమీర్ చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా.. మీరు అభిషేక్ ఆట గురించి ఏదైనా చెప్పండి. కానీ అతను మాత్రం స్లాగర్ కాదు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరైనా అసూయపడేంత గొప్ప బ్యాట్ స్వింగ్ అతని సొంతం. యువరాజ్ సింగ్ అతని మెంటార్ అని మనందరికీ తెలుసు.అభిషేక్ బ్యాట్ స్వింగ్ యువరాజ్ కంటే మెరుగ్గా ఉంటుంది.




# అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు.

# గంభీర్-సూర్య వేసిన మాస్టర్ ప్లాన్ అదుర్స్

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు తన పవర్ ఏంటో చూపించాడు. సూపర్ 8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సిక్సర్ల సునామీ సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా మూడు సార్లు డకౌట్ (0) అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్, సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చి అందరి నోళ్లు మూయించాడు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కేవలం 30 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. ఇందులో 4 ఫోర్లు, 4 కళ్లు చెదిరే సిక్సర్లు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్‌లో అతనికి ఇది మొదటి హాఫ్ సెంచరీ కావడం విశేషం. అభిషేక్ శర్మ ఇలా ఒక్కసారిగా గాడిలో పడటం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వేసిన ఒక తెలివైన మాస్టర్ ప్లాన్ ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు అభిషేక్ ఫామ్ చాలా దారుణంగా ఉండేది. లెఫ్ట్ హ్యాండర్ కావడంతో ప్రత్యర్థి జట్లు ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి దింపి అతడిని కట్టడి చేసేవి. అయితే ఈసారి గంభీర్-సూర్య ద్వయం ఒక వ్యూహాన్ని మార్చారు. ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టి, సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోవడమే కాకుండా నేరుగా ఓపెనింగ్‌కు పంపారు. దీనివల్ల లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కుదిరి జింబాబ్వే కెప్టెన్ లెక్కలు తలకిందులయ్యాయి. సాధారణంగా ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లు ఓపెనింగ్ చేస్తే ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ మొదలుపెడతారు. కానీ ఈసారి రైట్ హ్యాండర్ అయిన సంజూ శాంసన్ క్రీజులోకి రావడంతో జింబాబ్వే ఆ సాహసం చేయలేకపోయింది. సంజూ స్పిన్‌ను అద్భుతంగా ఆడతాడు కాబట్టి, వారు పేసర్లను దించక తప్పలేదు. పేస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అభిషేక్ సిద్ధహస్తుడు. సరిగ్గా ఇదే జరిగింది. సంజూ శాంసన్ 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి పునాది వేయగా, అభిషేక్ తన దూకుడుతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి మధ్య కుదిరిన 48 పరుగుల భాగస్వామ్యం ఈ టోర్నీలో భారత్‌కు అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ ఏకంగా 80 పరుగులు చేసింది. ఈ అదిరిపోయే ఆరంభం వల్లే టీమిండియా 256 పరుగుల భారీ స్కోరును సాధించగలిగింది. అభిషేక్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావడం, సంజూ శాంసన్ మెరుపులు మెరిపించడం చూస్తుంటే గంభీర్ వ్యూహం నూటికి నూరు శాతం ఫలించిందని అర్థమవుతోంది.



శనివారం, ఫిబ్రవరి 28, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# నిఖిల్ కూడా వారి దారిలోనే!



టాలీవుడ్‌లో ఓటీటీ విప్లవం రోజురోజుకీ మరింత వేగం అందుకుంటోంది. థియేటర్లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కూడా స్టార్ హీరోలకు సమాన వేదికలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కూడా త్వరలో ఓటీటీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే పీరియడ్ యాక్షన్ డ్రామా స్వయంభుతో పాటు పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నిఖిల్, ఇప్పుడు డిజిటల్ వరల్డ్‌లో కూడా తన ముద్ర వేయాలని చూస్తున్నార

నిఖిల్ మాత్రమే కాదు, గత కొన్ని సంవత్సరాల్లో టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ హీరోలు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో అడుగుపెట్టారు. రానా నాయుడు వెబ్‌సిరీస్ తో ఇప్పటికే వెంకటేష్, రానా ఓటీటీ లోకి ఎంట్రీ ఇచ్చి, ఆడియన్స్ ను అలరించారు. ఇక నాగ చైతన్య దూత అనే వెబ్‌సిరీస్ ద్వారా ఓటీటీలో అడుగుపెట్టి తనలోని ఇంటెన్స్ యాక్టర్‌ను చూపించారు. ఈ సిరీస్‌కు విమర్శకుల ప్రశంసలు లభించాయి. ప్రయోగాలు చేయడానికి రెడీ సత్యదేవ్ కూడా పలు డిజిటల్ ప్రాజెక్టులతో ఓటీటీలో తన రేంజ్‌ను విస్తరించారు. థియేటర్లలో మాత్రమే కాకుండా, ఓటీటీ వేదికల ద్వారా కథల ఎంపికలో ప్రయోగాలు చేయడానికి హీరోలు ఆసక్తి చూపుతున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కు పెరుగుతున్న ప్రాధాన్యం, పాన్ ఇండియా రీచ్, భాషా అవరోధాల తొలగింపు వంటి అంశాలు స్టార్ హీరోలను ఈ వైపు ఆకర్షిస్తున్నాయి. థియేట్రికల్ మార్కెట్‌కు పరిమితమైన కలెక్షన్లకు బదులుగా, డిజిటల్ ద్వారా గ్లోబల్ ఆడియెన్స్‌ను చేరుకునే అవకాశముండటం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు ఇప్పుడు నిఖిల్ కూడా అదే దారిలో అడుగులు వేస్తుండటం విశేషం. ఇప్పటికే కార్తికేయ 3, ది ఇండియా హౌస్ వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆయన, ఓటీటీ ద్వారా మరింత విభిన్నమైన కథాంశాలను అన్వేషించేందుకు సిద్ధమవుతున్నారు.

## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్టర్న్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

------



## దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

------------------

## కామెడీలో కథాత్మక జోడింపు

### విష్ణు విన్యాసం మూవీ





శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు.

## ది కేరళ స్టోరీ 2' చిత్రం విడుదలకు మార్గం సుగమం..

### స్టే ఎత్తివేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

'ది కేరళ స్టోరీ 2' సినిమా విడుదల కాకుండా కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను డివిజన్ బెంచ్ ఎత్తివేసింది. దీంతో ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. ఈ చిత్రం విడుదల కాకుండా హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల స్టే ఇచ్చింది. సీబీఎఫ్‌సీ తీరును తప్పుబడుతూ సినిమాను పునఃపరిశీలించాల్సిందిగా ఆదేశించింది. 15 రోజుల పాటు సినిమాపై స్టే విధించింది.సింగిల్ బెంచ్ తీర్పును చిత్ర నిర్మాత కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈరోజు సాయంత్రం వరకు ఇరువర్గాల తరపున సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీబాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది.2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్ 'ది కేరళ స్టోరీ 2' రూపొందింది. దీనికి కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా, విపుల్ అమృత్ లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్త, అదితి బాటియా, ఐశ్వర్య ఓజా ఈ చిత్రంలో నటించారు. నిజ జీవితంలో జరిగిన అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 27న విడుదల చేస్తామని చిత్ర బందం ప్రకటించగా, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో వాయిదా పడింది. ఈరోజు డివిజన్ బెంచ్ తీర్పుతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి.

## 'డెకాయిట్' కోసం వరంగల్ భద్రకాళి ఆలయంలో అడివి శేష్



విడుదలకు ముందు వరంగల్ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు శేష్, మృణాల్‌పై చిత్రీకరించిన 'రుబరూ' అనే రొమాంటిక్ సాంగ్ విడుదల ప్రేమ, ప్రతీకారం నేపథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో ఏప్రిల్‌లో రిలీజ్ వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ హీరో అడివి శేష్ తన తదుపరి చిత్రం 'డెకాయిట్' ప్రమోషన్లను వినూత్నంగా ప్రారంభించాడు. ఏప్రిల్‌లో సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, చిత్ర బృందం వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని, కథ ప్రారంభ దశ నుంచే తాను భాగస్వామిని అయ్యానని తెలిపాడు.ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రంలోని తొలి పాట 'రుబరూ'ను విడుదల చేశారు. అడివి శేష్, కథానాయిక మృణాల్ ఠాకూర్‌పై ఈ పాటను చిత్రీకరించారు. ఈ రొమాంటిక్ గీతం సినిమాలోని భావోద్వేగాలను చక్కగా ప్రతిబింబిస్తుందని అడివి శేష్ అన్నాడు. "ప్రేక్షకులతో ఈ కథను పంచుకునే ముందు, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలనుకున్నాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఏప్రిల్‌లో మీరందరూ చూస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నాడు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com